


# ఇంజనీరింగ్‌లో పాత ఫీజులే!

○ టీఏఎఫ్ఆర్సీ కమిటీలో నిర్ణయం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపునకు సర్కారు బ్రేక్ వేసింది. ఈ ఏడాది పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ నిర్వహించాలని డిసైడ్ అయింది. బుధవారం తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) సమావేశమైంది. దీనిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై చర్చించారు. రానున్న 2025-27 మూడేండ్ల బ్లాక్ పీరియెడ్‌కు

చేయకపోవడంతో, ఈ ఏడాది ఫీజుల పెంపును ఆపేయాలని డిసైడ్ అయినట్టు తెలిసింది. ఇప్పటికే అన్ని కాలేజీల్లో ఫీజుల పెంపుపై ప్రతిపాదనలు రెడీ చేయగా, దానిపై సమీక్షించేందుకు గానూ ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆ తర్వాతే ఫీజుల పెంపుపై నిర్ణయించాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇటీవల ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజులపై సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో సమావేశం జరగ్గా, ఫీజుల పెంపు సరిగా లేదని

# 21న జేఎన్టీయూహెచ్‌లో ఎప్‌సెట్‌పై అవగాహన కార్యక్రమం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ (ఎంసెట్)పై ఈనెల 21వ తేదీన ఉదయం పది గంటల నుంచి హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూహెచ్‌లో అవగాహన కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్ ప్రవేశాల గురించి విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, జేఎన్టీయూహెచ్ వీసీ టి కిషన్‌కుమార్‌రెడ్డి, రెక్టార్ కె విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి, ఎప్‌సెట్ క్యాంప్ అధికారి బి శ్రీనివాస్ పాల్గొంటారని వివరించారు. వారితోపాటు వివిధ విభాగాల అధిపతులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులు పాల్గొని ఇంజినీరింగ్ ప్రవేశాలు, కోర్సులు, కాలేజీల ఎంపిక, వాటి ప్రాధాన్యతల గురించి వివరిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగానికి 2,20,326 మంది దరఖాస్తు చేస్తే, 2,07,190 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వారిలో 1,51,779 (73.26 శాతం) మంది అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి సంబంధించి 86,762 మంది దరఖాస్తు చేయగా, 81,198 మంది పరీక్ష రాశారు.

రు.

# 405 మంది ధ్రువపత్రాల పరిశీలన

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో బుధవారం ఈ-సెట్ కౌన్సెలింగ్‌కు 405 మంది విద్యార్థులు హాజరయ్యారు. సిబ్బంది వీరి ధ్రువ పత్రాలు పరిశీలించారు. 75 మంది గైర్హాజరయ్యారు. గురువారంతో మొదటివిడత పూర్తవుతుందని ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి. బాలునాయక్ చెప్పారు.

# 21న ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌పై అవగాహన

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్ అడ్మిషన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల సందేహాలను తీర్చేందుకు ఈ నెల 21న కూకట్‌పల్లి లోని జేఎన్టీయూలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సును ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నట్టు ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తెలిపారు. ఈ సదస్సుకు విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కూడా హాజరుకావచ్చు. సదస్సులో ఎప్‌సెట్ అడ్మిషన్ల ప్రక్రియ, బ్రాంచి, కాలేజీ సెలక్షన్, కోర్ బ్రాంచీల ప్రాముఖ్యత, ఉద్యోగావకాశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.

# ఈసారికి పాత ఫీజులే!

**ఇంజినీరింగ్ ఫీజుల సవరణకు బ్రేక్**

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కోర్సుల ఫీజుల సవరణ మళ్లీ వాయిదాపడింది. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్‌ఆర్సీ) ప్రతిపాదనలకు సర్కారు బ్రేకులు వేసింది. దీంతో ఈ ఏడాది ఫీజుల పెంపు లేనట్టేనని తేలిపోయింది. ఈ విద్యాసంవత్సరంలో పాత ఫీజులే అమలుకానున్నాయి. జూలైలో కౌన్సెలింగ్ ప్రారంభం కానుండగా, పాత ఫీజుల ప్రకారమే సీట్లను భర్తీచేయనున్నారు.

**సబ్ కమిటీతో అధ్యయనం**

టీఏఎఫ్‌ఆర్సీ ప్రతిపాదిత ఫీజులపై సమగ్ర అధ్యయనం చేయాలని బుధవారం నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సబ్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకుంది. సబ్ కమిటీ ఏర్పాటు బాధ్యతలను తెలంగాణ ఉన్నత విద్యామండలికి అప్పగించారు. ఫీజుల ఖరారు కోసం బుధవారం మాసబ్‌ట్యాంక్‌లోని కార్యాలయంలో టీఏఎఫ్‌ఆర్సీ సమావేశమైంది. చైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్, మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఫీజుల సవరణపై ఈ సమావేశంలో చర్చించారు. టీఏఎఫ్‌ఆర్సీ ఇప్పటికే పలు కాలేజీల ఫీజులను ఖరారు చేయగా, కొన్ని కాలేజీల్లో ఫీజులు అసాధారణంగా పెరిగాయి. అయితే ఆయా ఫీజుల సవరణపై మరోమారు అధ్యయనం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యాకోర్సుల ఫీజుల సవరణకు ప్రస్తుతానికి బ్రేకులు పడినట్టేనని చెప్తున్నారు.

**భారం భరించలేకే?**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. ఇప్పటికే దాదాపు రూ. 8 వేల కోట్ల బకాయిలున్నాయి. ఈ బకాయిలను చెల్లించలేక సర్కారు సతమతమవుతున్నది. వీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయి. పాత ఫీజుల ప్రకారమైతే సర్కారుపై ఏటా రూ. 2,400 కోట్ల భారం పడుతున్నది. ప్రతిపాదిత ఫీజులతో సుమారుగా రూ. 800–900కోట్ల వరకు భారం పడే అవకాశమున్నట్టు తేలింది. ఇప్పటికే ఉన్న రూ. 8 వేల కోట్లకు తోడు కొత్తగా పెరిగేది కలుపుకొంటే సర్కారుపై ఏటా మూడు వేల కోట్ల భారం పడుతుంది. ఒకసారి పెంచితే మూడేండ్ల పాటు ఈ భారాన్ని భరించాల్సిందే. మూడేండ్ల తర్వాత మళ్లీ ఈ ఫీజులను బట్టి కొత్త ఫీజులను ఖరారు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే బకాయిలు చెల్లించలేక సర్కారు సతమతమవుతుండగా, కొత్త ఫీజులతో సమస్యలు తప్పవని భావించి కాలయాపనకు ఈ ప్రయత్నం చేస్తున్నట్టు కాలేజీల యాజమాన్యాలు అనుమానిస్తున్నాయి.